RNI NO.TELTEL/2022/83842

PRABHATA GAMANAM

ప్రభాత గమనం

తెలుగు దినపత్రిక

జర్నలిస్టుగా....ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకొచ్చి వాటి పరిష్కారానికి కృషి చేయాలనుకుంటున్నారా ?

విలువలతో కూడిన జర్నలిస్టుగా... ఆత్మగౌరవంతో పాత్రికేయుడుగా సాగాలనుకుంటున్నారా...

ప్రభాత గమనం తెలుగు దినపత్రిక మీకు ఆహ్వానం పలుకుతుంది. ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన విలేకరులు వెంటనే సంప్రదించండి.

ఫోన్ : 7780470374

వరంగల్ | సంచిక 234 | సంపుటి 4 | గురువారం | 14-05-2026 | పేజీలు 4 | వెల 3/-



04

## రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించొద్దు

- బక్రీద్ సందర్భంగా అప్రమత్తమైన పోలీస్ యంత్రాంగం
- అక్రమంగా పశువులను రవాణా చేస్తే కఠిన చర్యలు
- చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే క్రిమినల్ కేసులు తప్పవు
- రాష్ట్రవ్యాప్తంగా 203 చెక్ పోస్టులతో ముమ్మర తనిఖీలు
- సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులపై ప్రత్యేక నిఘా
- రెండు వర్గాల మధ్య ఘర్షణలు తలెత్తకుండా అప్రమత్తం
- పోలీస్, రెవెన్యూ, పశుసంవర్ధక శాఖల సమన్వయంతో చర్యలు
- వివిధ శాఖల అధికారులతో డీజీపీ సీవీ ఆనంద్ వీసీ

## ప్రేమ పేరుతో నయవంచన

- యువతిపై పలుమార్లు లైంగికదాడి
- బాధితురాలి ఫిర్యాదుతో నిందితుడి అరెస్టు

4





మహబూబాబాద్ జిల్లాలో గ్రామాల అభివృద్ధి, తాగునీటి సరఫరా, ధాన్యం–మొక్కజొన్న కొనుగోళ్లు, పెండింగ్ అభివృద్ధి పనుల పూర్తి తదితర అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం భారీగా నిధులు విడుదల చేస్తోందని, ఆ నిధులను పారదర్శకంగా వినియోగించి గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపర్చాలని అధికారులకు సూచించారు. వేసవి తీవ్రత దృష్ట్యా జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. మరోవైపు జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి ముఖ్యమంత్రి పర్యటన నాటికి పూర్తి చేయాలని ముఖ్యమంత్రి సలహాదారు, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

— మహబూబాబాద్, ప్రభాత గమనం

# గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు

- తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులకు మంత్రి ఆదేశం
- ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు రాకూడదు
- పంచాయతీ వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- పెండింగ్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి
- ముఖ్యమంత్రి పర్యటనకు ముందే పనులు పూర్తి చేయాలని సూచన
- ప్రభుత్వ భూముల ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకోవాలి
- అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి
- సమీక్ష సమావేశంలో మంత్రి సీతక్క, రాజ్యసభ ఎంపీ వేం నరేందర్ రెడ్డి



2

## వృత్తిలో వెలుగులు.. ప్రవృత్తిలో సేవా వెలుగులు



2

వృత్తిపరంగా ప్రతి ఇంటిలో వెలుగులు నింపుతున్న విద్యుత్ శాఖ ఉద్యోగులు, ప్రవృత్తిప రంగా పేదలు, దివ్యాంగులు, వృద్ధులు, అనాథ పిల్లల జీవితాల్లో కూడా వెలుగులు నింపుతున్నారని టీజీఎన్ పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి పేర్కొన్నారు. హోప్ ఫుల్ హార్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం పీఎంఎస్ఎస్ వై సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, కాకతీయ మెడికల్ కాలేజీ (కేఎంసీ) ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అత్యాధునిక పూర్తి ఆటోమేటిక్ 250 ఎల్ పిహెచ్ ఆర్వో వాటర్ ప్లాంట్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చే పేదలు, వారి కు టుంబ సభ్యులకు సంవత్సరమంతా స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో హోప్ ఫుల్ హార్ట్స్ సొసైటీ ముందుకు రావడం అభినందనీయమన్నారు.

- సేవా కార్యక్రమాల్లో టీజీఎన్ పీడీసీఎల్ ఉద్యోగుల ముందడుగు
- పేదల కోసం స్వచ్ఛమైన తాగునీటి సదుపాయం
- పీఎంఎస్ఎస్ వై ఆసుపత్రిలో ఆర్వో ప్లాంట్ ప్రారంభం
- విధి నిర్వహణతో పాటు సమాజ సేవలోనూ ఆదర్శంగా..
- అనాథలు, వృద్ధులు, నిరుపేదలకు అండగా ఉంటున్నాం : సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి

## నగరంలో చైన్ స్నాచర్ల బీభత్సం

- బంగారం ధరల పెరుగుదలతో రెచ్చిపోతున్న దొంగల
- వరంగల్-హనుమకొండలో వరుస చైన్ స్నాచింగ్ ఘటనలు
- మాస్కులు ధరించి ద్విచక్ర వాహనాలపై దుండగుల దాడులు
- వరుస ఘటనలతో బెంబేలెత్తుతున్న నగరవాసులు
- ఈ ఏడాదిలోనే 13 చైన్ స్నాచింగ్ కేసులు నమోదు
- చోరీ వాహనాలతోనే నేరాలకు పాల్పడుతున్న ముఠాలు
- మహిళలు, వృద్ధులనే టార్గెట్ చేస్తున్న దొంగలు
- ప్రత్యేక బృందాలతో నిందితుల కోసం పోలీసుల గాలింపు

3

మార్కెట్లో బంగారం ధరలు భారీగా పెరగడంతో చోరీలు ఎక్కువవుతున్నాయి. సులువుగా డబ్బులు సంపాదించాలన్న ఆశతో చైన్ స్నాచింగ్లకు పాల్పడుతున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చినవారే ఎక్కువగా చోరీలు చేస్తున్నట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. సోమవారం రాత్రి వరంగల్, హనుమకొండ నగరాల్లో వరుసగా మూడు ప్రాంతాల్లో స్నాచింగ్ జరిగింది. ద్విచక్ర వాహనంపై వచ్చిన ముగ్గురు దొంగలు మాస్కులు ధరించి స్నాచింగ్కు పాల్పడ్డారు స్థానిక పోలీసులతోపాటు సీసీఎస్ పోలీసులు బృందాలుగా విడిపోయి దొంగల వేట మొదలుపెట్టారు.

—వరంగల్ బ్యూరో, (ప్రభాత గమనం)



# గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు

- తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులకు మంత్రి ఆదేశం
- ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు రాకూడదు
- పంచాయతీ వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- పెండింగ్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి
- ముఖ్యమంత్రి పర్యటనకు ముందే పనులు పూర్తి చేయాలని సూచన
- ప్రభుత్వ భూముల ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకోవాలి
- అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి
- సమీక్ష సమావేశంలో మంత్రి సీతక్క, రాజ్యసభ ఎంపీ వేం నరేందర్ రెడ్డి



**మహబూబాబాద్, మే 13 (ప్రభాత గమనం):**

జిల్లాలో గ్రామాల అభివృద్ధి, తాగునీటి సరఫరా, ధాన్యం కొనుగోళ్లు, పెండింగ్ అభివృద్ధి పనులపై బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అధ్యక్షతన జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ముఖ్యమంత్రి సలహాదారు, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ వేసవి తీవ్రత నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా పంచాయతీరాజ్, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పకడ్బందీ ప్రణాళికలతో పనిచేయాలని ఆదేశించారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించిందని, వాటిని పద్దుల వారీగా వినియోగించి అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం కొనసాగుతున్న ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ వ్యవస్థలను బలోపేతం చేయడానికి భారీగా నిధులు మంజూరు చేస్తోందని, గ్రామాలు–పట్టణాల్లో పేద ప్రజల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, కొత్త లైన్లు, ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని మంత్రి సూచించారు.

## పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

అనంతరం ముఖ్యమంత్రి సలహాదారు, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే జూన్ నెలలో ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటించే అవకాశం ఉన్నందున నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజ్, ఎస్పీ కార్యాలయం, ఉద్యానవన విశ్వవిద్యాలయం, జేఎన్‌టీయూ, ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు తదితర అభివృద్ధి పనులను వేగవంతం చేసి ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. గత సీజన్‌తో పోలిస్తే ఈసారి ధాన్యం, మొక్కజొన్న దిగుబడులు అధికంగా ఉన్నందున హమాలీలు, లారీలు, ట్రాక్టర్లు, డీసీఎంలను సమృద్ధిగా అందుబాటులో ఉంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలని తెలిపారు. పంట మార్పిడి విధానంపై రైతులకు అవగాహన కల్పించాలని, ధాన్యంతో పాటు వాణిజ్య పంటలను సాగు చేసేలా ప్రోత్సహించాలని సూచించారు. దీంతో రైతులకు అధిక లాభాలు వస్తాయని పేర్కొన్నారు.

## ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు

జిల్లాలోని ప్రభుత్వ భూములను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఎవరైనా ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వేం నరేందర్ రెడ్డి సూచించారు. పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేయకుండా సహకరించాలని కోరారు.

## పారదర్శకంగా నిధుల వినియోగం

ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవోలు పారదర్శకంగా వ్యవహరించి నిధులను సక్రమంగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎంపీ పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు–అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే జిల్లాలో మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్ మాట్లాడుతూ ధాన్యం నిల్వల కోసం గోదాములు సిద్ధం చేయాలని, రవాణా వాహనాలు, హమాలీలను ముందుగానే అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై వివరించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్, జిల్లా ఫారెస్ట్ అధికారి విశాల్ బత్తుల, అదనపు కలెక్టర్ కె. అనిల్ కుమార్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి

- హన్మకొండ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్
- వంగర ధాన్యం కొనుగోలు కేంద్రం, రైస్ మిల్లులో ఆకస్మిక తనిఖీ

**భీమదేవరపల్లి/ఎల్కతుర్తి, ప్రభాత గమనం :**

గ్రామ సమైక్య సంఘాల ద్వారా నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ బాజ్‌పాయ్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎల్కతుర్తి మండలంలోని వంగర గ్రామంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్. రవి వంగర గ్రామంలో ఇప్పటివరకు 3,500 క్వింటాళ్ల వరి ధాన్యాన్ని సేకరించి రైస్‌మిల్లులకు తరలించినట్లు కలెక్టర్‌కు వివరించారు. ఇంకా సుమారు 15 లారీల వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని వేగంగా మిల్లర్లకు పంపించి, రైతుల ఖాతాల్లో సంబంధిత మొత్తాలను జమ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం కలెక్టర్ మాణిక్యపురి వెంకటేశ్వర రైస్‌మిల్లును పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు చేరుతున్న ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా సేకరిస్తున్నారా అనే అంశాన్ని పరిశీలించారు. అలాగే ఎఫ్‌సీఐ గోదాములకు ధాన్యం తరలింపు విధానంపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. రైతులకు ఎటువంటి నష్టం కలగకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని, మిల్లర్లు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత యాజమాన్యానికి సూచించారు. అనంతరం ఎల్కతుర్తి విశాల సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మక్కల కొనుగోలు కేంద్రాన్ని కూడా కలెక్టర్ పరిశీలించారు. మక్కల కొనుగోళ్లు సజావుగా జరిగేలా చూడాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ మేన శీను, జిల్లా సివిల్ సప్లై అధికారి వాజిద్ అలీ, డిసిఓ సంజీవ రెడ్డి, డిసిసిబి సీఈఓ వజీర్ సుల్తాన్ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలి

- ప్రత్యేక విద్యా వారోత్సవాల అవగాహన కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య




**హనుమకొండ, ప్రభాత గమనం :**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 11వ తేదీ నుంచి 17వ తేదీ వరకు నిర్వహిస్తున్న ప్రత్యేక విద్యా వారోత్సవాల సందర్భంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో బుధవారం హనుమకొండ కలెక్టరేట్‌లో సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులకు ఒకరోజు శిక్షణా, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గుడిని ఎంత శ్రద్ధగా చూసుకుంటారో బడిని కూడా అంతే బాధ్యతగా ప్రజాప్రతినిధులు చూసుకోవాలని సూచించారు. ప్రభుత్వ బడులు ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థానాలకు చేర్చాయని, ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా ఫలితాలు సాధిస్తున్నాయని పేర్కొన్నారు. పేద విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించడంలో సర్పంచులు, కౌన్సిలర్లు ముందుండాలని కోరారు. బడిబాట కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో విశ్వాసం పెంచాలని, ఉపాధ్యాయులు పిల్లలను సొంత పిల్లల్లా చూసుకుంటూ వారి ప్రతిభను వెలికితీయాలని సూచించారు. మహిళల విద్యతోనే కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. పాఠశాలలను ప్రజాప్రతినిధులు తరచూ సందర్శించి విద్యార్థుల సమస్యలను తెలుసుకోవాలని, మాదకద్రవ్యాలు, బాల్య వివాహాల వంటి సమస్యలపై అప్రమత్తంగా ఉండాలని సూచిం చారు. రాష్ట్ర ప్రభుత్వం 11 వేల మంది ఉపాధ్యాయులను నియమించిందని, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో డీఈఓ గిరిరాజు బాబు, డీడబ్ల్యూఓ విశ్వజ, ఉల్లాస్ అడల్ట్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ వేణుగోపాల్, మండలాల ఎంఈవోలు, గ్రామ సర్పంచులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ ప్రభుత్వ కళాశాలలో పీజీ ఎంట్రెన్స్ ఉచిత శిక్షణ

- సీపీగెట్-2026 కోసం 30 రోజుల ఉచిత కోచింగ్
- 13 సబ్జెక్టుల్లో రాష్ట్రస్థాయి ఆన్ లైన్ శిక్షణ
- ప్రతిష్టాత్మక యూనివర్సిటీల్లో ప్రవేశాలే లక్ష్యం
- ఇప్పటికే 550 మంది విద్యార్థుల నమోదు
- విద్యార్థుల భవిష్యత్తు కోసం అధ్యాపకుల ప్రత్యేక కృషి



**హనుమకొండ, మే 13 (ప్రభాత గమనం):**

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాల్లో భాగంగా కాకతీయ ప్రభుత్వ కళాశాల (స్వయంప్రతిపత్తి), హనుమకొండలో సీపీగెట్–2026 (CPGET) ప్రవేశ పరీక్ష కోసం 30 రోజుల ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి. శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి పింగిళి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి. చంద్రమౌళి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి. శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ఏడాది కళాశాలలో కెమిస్ట్రీ, ఇంగ్లీష్, కామర్స్, బాటనీ, జువాలజీ, పొలిటికల్ సైన్స్, మైక్రోబయాలజీ, కంప్యూటర్ సైన్స్, మ్యాథమెటిక్స్, బయోటెక్నాలజీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, ఎకనామిక్స్, ఫిజిక్స్ తదితర 13 సబ్జెక్టుల్లో రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ పూర్తి చేస్తున్న విద్యార్థులకు ఇతర కళాశాలల అధ్యాపకులతో కలిసి ఆన్‌లైన్ ద్వారా ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మంచి ర్యాంకులు సాధించి ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలని సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమం బుధవారం నుంచే ప్రారంభమైనట్లు పేర్కొన్నారు. పింగిళి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి. చంద్రమౌళి మాట్లాడుతూ సెలవుల సమయంలో కూడా విద్యార్థుల భవిష్యత్తు కోసం అధ్యాపకులు ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమాలు విద్యార్థులతో పాటు అధ్యాపకుల అధ్యయనానికి కూడా ఉపయోగపడతాయని తెలిపారు.ఈ సందర్భంగా 13 సబ్జెక్టులకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమ నిర్వాహకులు, పీజీ కోఆర్డినేటర్ ఆచార్య వాసం శ్రీనివాస్ మాట్లాడుతూ కళాశాల కెమిస్ట్రీ శాఖ గత 14 సంవత్సరాలుగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఉచిత పీజీ ప్రవేశ శిక్షణ కార్యక్రమం ద్వారా ఎంతోమంది విద్యార్థులు లబ్ధి పొందారని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా సుమారు 550 మంది విద్యార్థులు నమోదు చేసుకున్నారని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాళ్లు ఆర్. రజనీలత, ఆచార్య డి. రాజశేఖర్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఆచార్య శ్రీనాథ్, వివిధ విభాగాల అధిపతులు టీఎస్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ సమత, డాక్టర్ ఇ. కోమల, డాక్టర్ పల్లవి, డాక్టర్ టి.డి. దినేశ్, డాక్టర్ కొమురయ్య, డాక్టర్ బి. కవిత, ఆచార్య వెంకటరమణ, డాక్టర్ శ్రవణ కుమారి, డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ జె. చిన్నా, డాక్టర్ ప్రదీప్ శ్రవణ్, డాక్టర్ కిషోర్, డాక్టర్ అరుణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వృత్తిలో వెలుగులు.. ప్రవృత్తిలో సేవా వెలుగులు

**వరంగల్, మే 13 (ప్రభాత గమనం):**

- సేవా కార్యక్రమాల్లో టీజీఎన్ పీడీసీఎల్ ఉద్యోగుల ముందడుగు
- పేదల కోసం స్వచ్ఛమైన తాగునీటి సదుపాయం
- పీఎంఎస్ఎస్ వై ఆసుపత్రిలో ఆర్వో ప్లాంట్ ప్రారంభం
- విధి నిర్వహణతో పాటు సమాజ సేవలోనూ ఆదర్శంగా ఉద్యోగులు
- అనాథలు, వృద్ధులు, నిరుపేదలకు అండగా ఉంటున్నాం : సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి



వృత్తిపరంగా ప్రతి ఇంటిలో వెలుగులు నింపుతున్న విద్యుత్ శాఖ ఉద్యోగులు, ప్రవృత్తిప రంగా పేదలు, దివ్యాంగులు, వృద్ధులు, అనాథ పిల్లల జీవితాల్లో కూడా వెలుగులు నింపుతున్నారని టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి పేర్కొన్నారు. హోప్‌ఫుల్ హార్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం పీఎంఎస్ఎస్‌వై సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, కాకతీయ మెడికల్ కాలేజీ (కేఎంసీ) ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అత్యాధునిక పూర్తి ఆటోమేటిక్ 250 ఎల్‌పిహెచ్ ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చే పేదలు, వారి కు టుంబ సభ్యులకు సంవత్సరమంతా స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో హోప్‌ఫుల్ హార్ట్స్ సొసైటీ ముందుకు రావడం అభినందనీయమన్నారు. సమాజ సేవలో టీజీఎన్‌పీడీసీఎల్ ఉద్యోగులు ఎప్పుడూ ముందుంటారని, 2023 లో 30 మంది సభ్యులతో ప్రారంభమైన ఈ సొసైటీ సేవా కార్యక్రమాలు అందుకు నిదర్శనమని కొనియాడారు. డాక్టర్లు ప్రజల ప్రాణాలను కాపాడితే, విద్యుత్ ఉద్యోగులు ప్రతి ఇంటిలో వెలుగులు నింపుతున్నారని పేర్కొన్నారు. సమాజంలో ఎక్కడ అవసరం ఉన్నా అక్కడ సేవ చేయాలనే తపనతో సొసైటీ సభ్యులు పనిచేస్తుండటం స్ఫూర్తిదాయకమన్నారు. వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు నక్కలగుట్టలో మూడోసారి చలివేంద్రం ఏర్పాటు చేసి సేవలు అందిస్తున్నారని తెలిపారు. విధి నిర్వహణలో తీరికలేకున్నా సమాజ సేవకు సమయం కేటాయిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని అన్నారు. అనంతరం కాకతీయ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ సంధ్యారాణి, ఎంజీఎం ఆసుపత్రి సూ పరింటెండెంట్ హరిచంద్ర రెడ్డి, డాక్టర్ బాల రాజు, డాక్టర్ ప్రతాప్, డాక్టర్ మురళి మాట్లాడు తూ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ముందుకొచ్చిన హోప్‌ఫుల్ హార్ట్స్ సొసైటీ సేవలను అభినందించారు. ప్రతి ఒక్కరూ సమా జ సేవలో భాగస్వాములు కావాలని కోరారు.

## సేవా కార్యక్రమాల్లో ముందున్న హోప్‌ఫుల్ హార్ట్స్

వరంగల్ ఉమ్మడి జిల్లాలో హోప్‌ఫుల్ హార్ట్స్ సొసైటీ గత కొంతకాలంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజ అభ్యున్నతికి కృషి చేస్తోంది. వరంగల్, హనుమకొండ ఆపరేషన్ సర్కిల్‌లకు చెందిన టీజీఎన్‌పీడీసీఎల్ ఉద్యో గులు, వారి స్నేహితులు కలిసి ఈ సంస్థను ని ర్వహిస్తున్నారు. సొసైటీ సభ్యులు ప్రతి నెలా అ నాథాశ్రమాలు, ఆశ్రయ గృహాలను సందర్శించి నిత్యావసర సరుకులు, దుస్తులు, మందులు అం దజేస్తున్నారు. 2023 వరదల సమయంలో కొండాయిలో బా ధిత కుటుంబాలకు గృహోపకరణాలు పంపిణీ చేయగా, గత డిసెంబర్‌లో నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.



ప్రభాత గమనం

వరంగల్, గురువారం, 14-05-2026



# కాంగ్రెస్ నాయకుడు కోరం శేషయ్య మృతి

- నివాళులర్పించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు
- గార్ల మండలంలో విషాదం

**గార్ల, మే 13 (ప్రభాత గమనం) :**

మండలంలోని చిన్న కిష్టాపురం గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్టీ కాలనీకి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం శేషయ్య (55) బుధవారం గుండెపోటుతో అకాల మరణం చెందారు. శేషయ్య మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.శేషయ్య మరణవార్త తెలిసిన వెంటనే గార్ల సింగిల్ విండో చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ తన అనుచరులతో కలిసి మృతుని నివాసానికి చేరుకున్నారు. ఆయన భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. శేషయ్య మరణం పార్టీకి తీరని లోటని, ఆయన క్రమశిక్షణ కలిగిన నాయకుడని కొనియాడారు. అనంతరం శోకసప్తప్త కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. తక్షణ సహాయంగా కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు భూక్య నాగేశ్వరరావు, తాళ్లపల్లి కృష్ణ గౌడ్, పళ్ళ నరసయ్య, కోల కుమార్ గౌడ్, బానోత్ సురేష్, మాలోత్ మాన్సింగ్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు. శేషయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ, ఆయన కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# బక్రీద్ వేళ శాంతిభద్రతలే ముఖ్యం

- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- జిల్లా ఎస్పీ డా. శబరీష్ హెచ్చరిక

**మహబూబాబాద్, మే13 (ప్రభాత గమనం) :**



బక్రీద్ పండుగను జిల్లా ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో, మత సామరస్యంతో జరుపుకోవాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఐపీఎస్ పిలుపునిచ్చారు. పండుగ ఏర్పాట్లు, శాంతిభద్రతల పరిరక్షణపై బుధవారం ఆయన జిల్లా కార్యాలయంలో గో రక్షకులు, హిందూ సంఘాల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు చేసేవారిపై ఎస్పీ తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోకూడదని, ప్రతి ఒక్కరూ దేశంలోని జంతు సంరక్షణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని స్పష్టం చేశారు. మత విద్వేషాలు రగిల్చేలా లేదా శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా పోస్టులు పెడితే ఉపేక్షించేది లేదని తెలిపారు. ఏదైనా ఘటన జరిగినప్పుడు వాస్తవాలు తెలుసుకోకుండా ఆందోళనలు సృష్టించవద్దని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని యువతకు సూచించారు.జంతువుల అక్రమ రవాణా, నిబంధనలకు విరుద్ధంగా జరిగే వధలను అరికట్టడానికి పోలీస్ యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపట్టినట్లు ఎస్పీ వివరించారు. "జిల్లా వ్యాప్తంగా 6 చెక్ పోస్టులను ఏర్పాటు చేశాం. 24 గంటల పాటు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నాం. అనుమానాస్పద కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాం." అని ఆయన పేర్కొన్నారు. ఎక్కడైనా చట్టవిరుద్ధ కార్యకలాపాలు గమనించినా లేదా అనుమానాస్పద ఘటనలు ఎదురైనా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఇందుకోసం ప్రత్యేక ఫోన్ నంబర్లను అందుబాటులో ఉంచారు. జిల్లా ఎస్పీ: 8712656900, కంట్రోల్ రూమ్: 8712656999, డీఎస్పీ మహబూబాబాద్: 8712656904, డీఎస్పీ తొర్రూరు: 8712656905, అత్యవసర సేవలు: 100. ఈ సమావేశంలో మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతి రావు, తొర్రూరు డీఎస్పీ కృష్ణ కిషోర్, ఇతర పోలీస్ అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు

# గ్రామాభివృద్ధిలో విద్యారంగానిదే కీలక పాత్ర

- డ్రాప్ అవుట్స్ నిర్మూలనపై ప్రత్యేక దృష్టి అవసరం
- నాణ్యమైన విద్యకు సమన్వయంతోనే సాధ్యం
- యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడాలి
- ప్రతి గ్రామంలో మోడల్ స్కూల్స్ అభివృద్ధి చేయాలి
- మౌలిక వసతుల కల్పనలో గ్రామపంచాయతీల బాధ్యత కీలకం : జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్
- ప్రజాపాలన-ప్రగతీ ప్రణాళికలో భాగంగా సర్పంచులకు ప్రత్యేక శిక్షణ

## పాఠశాలల బలోపేతానికి సర్పంచులు ముందుండాలి



**మహబూబాబాద్, మే 13 (ప్రభాత గమనం):**

ప్రజాపాలన–ప్రగతీ ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో బుధవారం జెడ్పీహెచ్ఎస్ కురవి పాఠశాలలో కురవి, సీరోలు మండలాల సర్పంచులకు ఒకరోజు ప్రత్యేక శిక్షణ (ఓరియెంటేషన్) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో ముఖ్యంగా విద్యారంగ అభివృద్ధిలో స్థానిక సంస్థల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. గ్రామ పాఠశాలల బలోపేతమే గ్రామ ప్రగతికి పునాదిగా నిలుస్తుందని స్పష్టం చేశారు. విద్యను ప్రజా ఉద్యమంగా మార్చేందుకు ప్రతి గ్రామంలో సర్పంచులు ముందుండి పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల హాజరు, పాఠశాల శుభ్రత, భద్రత, త్రాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులపై గ్రామ పంచాయతీలు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. గ్రామాల్లో డ్రాప్అవుట్స్‌ను పూర్తిగా నిర్మూలించడం సర్పంచుల తక్షణ లక్ష్యంగా ఉండాలని అన్నారు. విద్యాభివృద్ధి గ్రామం మొత్తం కలిసి ముందుకు తీసుకెళ్లాల్సిన సమిష్టి బాధ్యత అని తెలిపారు. తల్లిదండ్రులను పాఠశాల కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడం ద్వారా విద్యార్థుల నైపుణ్యాలు మరింత పెరుగుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఇటీవల తాను సందర్శించిన పాఠశాలల్లో కనిపించిన మంచి విధానాలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ (ఐఎఫ్‌పీఎస్), స్మార్ట్ టీచింగ్ విధానాలు, స్వచ్ఛతపై విద్యార్థుల్లో పెరుగుతున్న అవగాహనను ప్రశంసించారు. ప్రతి గ్రామంలో ఇలాంటి మోడల్ పాఠశాలలను అభివృద్ధి చేయడానికి సర్పంచులు చురుకైన పాత్ర పోషించాలని కోరారు. ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచులు, పాఠశాల కమిటీలు, విద్యాశాఖ అధికారుల మధ్య సమన్వయం పెరిగితేనే నాణ్యమైన విద్యను అందించగలమని కలెక్టర్ స్పష్టం చేశారు. అదేవిధంగా యువతలో డ్రగ్స్ వినియోగ నివారణ, రోడ్డు భద్రత, బాల్య వివాహాల నిరోధం వంటి అంశాలపై కూడా సర్పంచులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఆల్వాల సత్యనారాయణమూర్తి, మండల విద్యాశాఖ అధికారులు బాలాజీ నాయక్, ఇస్లావత్ లచ్చిరాం నాయక్, ఏసీజీఈ మందుల శ్రీరాములు, ఎఫ్ఏఓ బానోత్ శంకర్ నాయక్, సీఎంఓ వంగ సురేష్, ఏఎస్‌సీ సంతోష్, ఎంపీడీవోలు వీరబాబు, మహమ్మద్ గౌస్ పాషా, స్థానిక ప్రధానోపాధ్యాయులు ఎండి వహీద్, ఆర్పీలు ప్రవీణ్, శివప్రసాద్, లింగమూర్తి, ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచులు పాల్గొన్నారు.

# జీవో 98 రద్దు చేయాల్సిందే!



- మున్నేరు నీటి తరలింపుపై మండిపడుతున్న గార్ల ప్రజానీకం
- పీసా చట్టానికి తూట్లు.. గిరిజన రైతులను విస్మరిస్తారా?
- ఎమ్మెల్సీ కోదండరాంకు తెలంగాణ జన సమితి వినతి

**గార్ల, మే 13 (ప్రభాత గమనం) :**

మహబూబాబాద్ జిల్లా గార్ల మండలంలో సాగునీటి సెగలు రాజుకుంటున్నాయి. స్థానిక గిరిజన రైతుల గొంతు ఎండగట్టి, పుష్కలంగా నీరున్న ప్రాంతాలకు నీటిని తరలించేందుకు ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం. 98 ఇప్పుడు వివాదాస్పదంగా మారింది. సీతారామ ప్రాజెక్టు కాలువ ద్వారా మున్నేరు నీటిని పాలేరుకు తరలించే పనులను నిలిపివేయాలని, ఈ మేరకు విడుదల చేసిన వివాదాస్పద జీవోను తక్షణమే రద్దు చేయాలని తెలంగాణ జన సమితి (TJS) రాష్ట్ర నాయకులు గిన్నారపు మురళీతారకరామారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం వారు శాసనమండలి సభ్యులు (MLC) ప్రొఫెసర్ ఎం. కోదండరాంకు వినతిపత్రం సమర్పించారు.గార్ల మండలం దాదాపు 90 శాతం వ్యవసాయంపై ఆధారపడిన ఏజెన్సీ ప్రాంతం. ఇక్కడి గిరిజన, పేద రైతులు వర్షాధార కుంటలు, చిన్న చెరువులపైనే ఆధారపడుతున్నారు. మున్నేరు వాగు నీటితో తమ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని దశాబ్దాలుగా ఆశపడుతుంటే, ప్రభుత్వం మాత్రం ఆ నీటిని ఇక్కడి భూముల్లో కాలువలు తవ్వి మరీ పాలేరుకు తరలించడం ఏంటని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వినతిపత్రం సమర్పించిన అనంతరం మురళీతారకరామారావు మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతాల్లో ఎలాంటి ప్రాజెక్టులు చేపట్టినా గ్రామసభల ఆమోదం తప్పనిసరి. కానీ, గార్లలో పీసా (PESA) గ్రామసభల అభిప్రాయం తీసుకోకుండానే జీవో ఇచ్చి, అకస్మాత్తుగా సర్వేలు నిర్వహిస్తూ రైతులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు.2009లోనే వైఎస్సార్ హయాంలో మున్నేరు ప్రాజెక్టు కోసం రూ. 131 కోట్లు మంజూరైనా ఇప్పటివరకు పనులు మోక్షం పొందలేదు. ఆ ప్రాజెక్టును గాలికొదిలేసి, ఇప్పుడు లింకు కాలువల పేరుతో నీటిని తరలించడం వెనుక రాజకీయ ప్రయోజనాలు ఉన్నాయని విమర్శించారు.తొలుత రూ. 162 కోట్లు కేటాయించిన ప్రభుత్వం, ఆ తర్వాత దాన్ని రూ. 204 కోట్లకు పెంచడం వెనుక ఉన్న మతలబు ఏమిటని ఆయన ప్రశ్నించారు.తక్షణమే మున్నేరు–పాలేరు లింక్ కెనాల్ పనులను నిలిపివేయాలి.పాత ప్రతిపాదన ప్రకారం మున్నేరు ప్రాజెక్టును నిర్మించి స్థానిక భూములకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించాలి.సీతారామ ప్రాజెక్టులో భాగంగా రోళ్ళపాడు రిజర్వాయర్ నిర్మించి.. టేకులపల్లి, ఇల్లందు, గార్ల, బయ్యారం, డోర్నకల్ వంటి బీడు భూములకు నీరు మళ్లించాలి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మంత్రులు కేవలం కొన్ని ప్రాంతాల అభివృద్ధికే పరిమితం కాకుండా, ఏజెన్సీ ప్రాంతాల పట్ల వివక్షను వీడాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్సీ కోదండరాం గిరిజన రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.

# నగరంలో చైన్ స్నాచర్ల బీభత్సం

- బంగారం ధరల పెరుగుదలతో రెచ్చిపోతున్న దొంగల
- వరంగల్-హనుమకొండలో వరుస చైన్ స్నాచింగ్ ఘటనలు
- మాస్కులు ధరించి ద్విచక్ర వాహనాలపై దుండగుల దాడులు
- వరుస ఘటనలతో బెంబేలెత్తుతున్న నగరవాసులు
- ఇతర రాష్ట్రాల ముఠాలపై పోలీసుల అనుమానం
- ఈ ఏడాదిలోనే 13 చైన్ స్నాచింగ్ కేసులు నమోదు
- చోరీ వాహనాలతోనే నేరాలకు పాల్పడుతున్న ముఠాలు
- మహిళలు, వృద్ధులనే టార్గెట్ చేస్తున్న దొంగలు
- ప్రత్యేక బృందాలతో నిందితుల కోసం పోలీసుల గాలింపు



**వరంగల్ బ్యూరో, మే 13 (ప్రభాత గమనం) :**

మార్కెట్లో బంగారం ధరలు భారీగా పెరగడంతో చోరీలు ఎక్కువవుతున్నాయి. సులువుగా డబ్బులు సంపాదించాలన్న ఆశతో చైన్ స్నాచింగ్లకు పాల్పడుతున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చినవారే ఎక్కువగా చోరీలు చేస్తున్నట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. సోమవారం రాత్రి వరంగల్, హనుమకొండ నగరాల్లో వరుసగా మూడు ప్రాంతాల్లో స్నాచింగ్ జరిగింది. ద్విచక్ర వాహనంపై వచ్చిన ముగ్గురు దొంగలు మాస్కులు ధరించి స్నాచింగ్కు పాల్పడ్డారు స్థానిక పోలీసులతోపాటు సీసీఎస్ పోలీసులు బృందాలుగా విడిపోయి దొంగల వేట మొదలుపెట్టారు.

### ఈ ఏడాదిలో 13 చైన్ స్నాచింగ్లు

ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన నిందితులు ఎక్కువగా ముందు స్థానికంగా ద్విచక్ర వాహనాలను చోరీ చేస్తారు. దానిపై తిరుగుతూ చైన్ స్నాచింగ్లకు పాల్పడుతుంటారు. సీసీ కెమెరాల్లో నిందితులు ఉపయోగించిన వాహన నంబరు గుర్తించినా చిరునామా తెలుసుకునే క్రమంలో గతంలో వాహనం చోరీకి గురైందని, ఇతర ప్రాంతాల్లోని ఠాణాల్లో కేసులు నమోదై ఉండటంతో ఏమీ చేయలేకపోతున్నారు. వాహనం చోరీ చేసిన రోజున అక్కడున్న సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. ఇటీవల వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో జరిగిన స్నాచింగ్ లు ఇతర రాష్ట్రాల నుంచి లేదా హైదరాబాద్ పరిసర ప్రాంతాల నుంచి వచ్చినవారే చేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు.


### వరుస ఘటనలు

వరంగల్ లేబర్ కాలనీ, క్రిస్టియన్ కాలనీలో ఇంటి ముందు కూర్చుని చరవాణిలో మాట్లాడుతున్న న్యాయవాది వివేకానంద మెడలో నుంచి తులంన్నర బంగారు గొలుసును అపహరించుకుపోయారు. నిందితుల్ని పట్టుకునేందుకు ఆయన ప్రయత్నించగా తప్పించుకుని పారిపోయారు. దీంతో న్యాయవాదికి స్వల్పంగా గాయాలయ్యాయి. మూడు నెలల క్రితం సుబేదారి ఎక్సైజ్ కాలనీలో ఉదయం ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు వ్యక్తులు ఇంటి ముందు ముగ్గు వేస్తున్న ఓ మహిళ మెడలో నుంచి బంగారు గొలుసు ఎత్తుకెళ్లారు. వరంగల్ కాశీబుగ్గ సొసైటీ కాలనీలో సోమవారం రాత్రి ద్విచక్ర వాహనంపై వచ్చిన ముగ్గురు వ్యక్తులు ఇంటి ముందు పిల్లలకు అన్నం తినిపిస్తున్న మహిళ మెడలో నుంచి బంగారు గొలుసు అపహరించుకుపోయారు.

# పోక్సో కేసులో అరెస్ట్ చేయకుండా నోటీసులా..?

- బండి భగీరథ్ వ్యవహారంలో ఆశ్చర్యపోతున్న న్యాయవాదులు

**హైదరాబాద్, మే 13 (ప్రభాత గమనం):**


GOVERNMENT OF TELANGANA STATE
(POLICE DEPARTMENT)

Station House Officer,
P.S. Pet-Basheerabad, Cyberabad.
Date: 12-05-2026.

No. ___/Notice/PBAD/CYB/2026.

NOTICE

Whereas, on the basis of a complaint lodged by the mother of the victim child **(whose identity and details are kept confidential in accordance with the provisions of the POCSO Act and Rules)**, a criminal case vide FIR No. 684/2026, U/s. 74, 75 of BNS and Sec. 11 r/w 12 of the Protection of Children from Sexual Offences Act, 2012, has been registered at this Police Station against you and others. Later, based on the statement of victim, the section of law was altered to Sec. 5 (l) r/w 6 of the Protection of Children from Sexual Offences Act, 2012.

In connection with the said case, you are hereby instructed to appear before the undersigned officer along with Bandi Sai Bhagirath, who is involved in this case, by tomorrow (Date:13.05.2026) up to 02:00 PM for the purpose of inquiry/investigation.

Please note that failure to comply with this notice may result in legal action being initiated against you in accordance with law.

12/05/2026.
Inspector of Police,
P.S. Pet-Basheerabad, Cyberabad.

To.
CH. Vamshi krishna s/o CH. Rajanna,
Age: 46 yrs; occu: Doctor at Karimnagar Karthikeya Hospital, Sai Nagar, KMNR,
R/o H No: 2-10-204, Jyothi Nagar, Karimnagar
Cell: 99494-32663.
(Bandi Bagheerath's Meternal uncle)

మైనర్‌పై అత్యాచారం ఆరోపణలు ఎదుర్కొంటున్న పోక్సో కేసు నిందితుడు బండి భగీరథ్‌ను వెంటనే అరెస్ట్ చేయకుండా, నాలుగు రోజుల అనంతరం ఆయన నివాసానికి వెళ్లి విచారణకు హాజరు కావాలంటూ పోలీసులు నోటీసులు ఇవ్వడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ వ్యవహారంపై న్యాయ నిపుణులు, క్రిమినల్ లాయర్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. రేప్, మర్డర్, పోక్సో వంటి తీవ్రమైన నాన్–బెయిలబుల్ నేరాల్లో నిందితులు పారిపోకుండా తక్షణమే అరెస్ట్ చేయడం సాధారణ ప్రక్రియగా భావిస్తారు. అయితే ఈ కేసులో మాత్రం ఐదు రోజులైనా అరెస్ట్ జరగకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇటీవల కరీంనగర్‌లో నిందితుడి ఇంటికి వెళ్లిన పోలీసులు, పోలీస్ స్టేషన్‌కు విచారణ కోసం రావాలంటూ నోటీసు అందజేయడం మరింత వివాదాస్పదమైంది. పోక్సో వంటి తీవ్రమైన కేసుల్లో ఈ తరహా నోటీసులు ఇవ్వడం చట్టపరంగా సరైన విధానమా అనే ప్రశ్నలు న్యాయవర్గాల్లో వినిపిస్తున్నాయి. సీనియర్ క్రిమినల్ న్యాయవాదుల అభిప్రాయం ప్రకారం, నాన్–బెయిలబుల్ కేసుల్లో ఇలాంటి విధానం అరుదైనదని, ఇది విచారణ ఆలస్యానికి దారితీసే అవకాశం ఉందని అంటున్నారు. పోక్సో చట్టం కింద నమోదైన కేసుల్లో బాధితురాలి రక్షణ, వేగవంతమైన దర్యాప్తు అత్యంత ముఖ్యమని వారు పేర్కొంటున్నారు. ఇక రాజకీయ వర్గాల్లో కూడా ఈ వ్యవహారం చర్చకు దారి తీసింది. నిందితుడిపై పోలీసులు చూపుతున్న వైఖరి వెనుక రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి

# ప్రభుత్వ ఏర్పాటులో
# వెన్నం శ్రీకాంత్ రెడ్డిది కీలక పాత్ర

- మంత్రి సీతక్క, రాజ్యసభ ఎంపీ వేం నరేందర్ రెడ్డి ప్రశంసలు
- పార్టీ కోసం శ్రమించిన నాయకులకు కాంగ్రెస్ లో గుర్తింపు
- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా వెన్నం శ్రీకాంత్ రెడ్డి బాధ్యతల స్వీకరణ
- గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తానన్న శ్రీకాంత్ రెడ్డి
- మానుకోట కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం
- యువతలో పఠనాసక్తి పెంపొందించడమే లక్ష్యం : వెన్నం



**మహబూబాబాద్, మే 13 (ప్రభాత గమనం):**

జిల్లాలో అభివృద్ధి పనుల బలోపేతానికి, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో వెన్నం శ్రీకాంత్ రెడ్డి కీలక పాత్ర పోషించారని మంత్రి సీతక్క, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా వెన్నం శ్రీకాంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన నాయకులకు కాంగ్రెస్ ప్రభుత్వం తగిన గుర్తింపు ఇస్తోందన్నారు. వెన్నం శ్రీకాంత్ రెడ్డి గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తూ కార్యకర్తలను సమన్వయం చేశారని, ఎన్నికల సమయంలో పార్టీ విజయానికి విశేషంగా పనిచేశారని కొనియాడారు. ప్రజలకు విద్యా, విజ్ఞాన సేవలు అందించే గ్రంథాలయ వ్యవస్థ అభివృద్ధికి శ్రీకాంత్ రెడ్డి సమర్థవంతంగా కృషి చేస్తారనే నమ్మకం ఉందన్నారు. యువతలో పఠనాసక్తి పెంపొందించడంలో గ్రంథాలయాల పాత్ర కీలకమని పేర్కొన్నారు. చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం వెన్నం శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచిన పార్టీ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటానని, యువతలో చదువుపై ఆసక్తి పెంచేందుకు కృషి చేస్తానని అన్నారు.

### మానుకోట కాంగ్రెస్ శ్రేణుల్లో నయా జోష్

వెన్నం శ్రీకాంత్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమంతో మానుకోటలో కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. గ్రంథాలయ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ రియాజ్ శ్రీకాంత్ రెడ్డితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే మురళీ నాయక్, డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళీ నాయక్, రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి ఝాన్సీ, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షుడు భరత్ బాబు, సీపీఐ జిల్లా కార్యదర్శి విజయ్ సారధి, అజయ్ సారధి, సీపీఎం జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్, రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు రాధా, మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి, మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్, వైస్ చైర్మన్ మదన్ లోయ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు రాం రెడ్డి, జిల్లా గ్రంథాలయ అధికారి శ్రీలత, యూత్ అధ్యక్షుడు సురేష్, బాలు చౌహాన్, వార్డు కౌన్సిలర్ అరుణ, వివిధ వార్డు కౌన్సిలర్లు, రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీకాంత్ రెడ్డికి సన్మానం

- ఘనంగా సన్మానించిన గార్ల మండల నాయకులు



**గార్ల, మే 13 (ప్రభాత గమనం) :**

మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నియమితులైన శ్రీ వెన్నం శ్రీకాంత్ రెడ్డి ఈరోజు అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి గార్ల మండలం నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు తరలివచ్చి శ్రీకాంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.గ్రంథాలయ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీకాంత్ రెడ్డిని గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, చిన్న బంజర సర్పంచ్ బానోతు మోతిలాల్, ఇల్లందు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్య నాగేశ్వరరావు కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. జిల్లాలో విద్యావ్యాప్తికి, గ్రంథాలయాల అభివృద్ధికి శ్రీకాంత్ రెడ్డి కృషి చేస్తారని వారు ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ అభినందన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ శంషాద్ బేగం, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణ గౌడ్, గార్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పళ్ళ నరసయ్య తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు షేక్ యాకుబ్ పాషా ఆధ్వర్యంలో యువ నాయకులు భూక్య బాబూలాల్, బానోత్ సురేష్, కోలా కుమార్ గౌడ్, సర్వేశ్ తదితరులు శ్రీకాంత్ రెడ్డిని కలిసి పూల మాలలతో అభినందించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ఒక సమర్థవంతమైన నాయకుడిని నియమించడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.



## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

**ప్రభాత గమనం, వరంగల్ క్రైమ్ బ్యూరో :**

వరంగల్ కమిషనరేట్ పరిధిలోని హసన్‌పర్తి పోలీస్ స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు తీసుకున్న సీఐ మహేందర్ ఆధ్వర్యంలో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ రౌడీ షీటర్లకు చట్ట విరుద్ధ కార్యకలాపాలకు, భూ కబ్జాలకు దూరంగా ఉండాలని, సమాజంలో శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడవద్దని హెచ్చరించారు. అలాగే భవిష్యత్తులో ఎటువంటి నేర కార్యకలాపాల్లో పాల్గొనకుండా బాధ్యతాయుతమైన పౌరులుగా జీవించాలని సూచించారు. యువత చెడు మార్గాలను విడిచిపెట్టి ఉపాధి, కుటుంబ బాధ్యతలపై దృష్టి పెట్టాలని తెలిపారు. నేరాలకు పాల్పడినట్లయితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**మహబూబాబాద్, మే 13 (ప్రభాత గమనం):**



2026–27 విద్యా సంవత్సరానికి సంబంధించి హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, బేగంపేటలో 1వ తరగతి ప్రవేశాల కోసం మహబూబాబాద్ జిల్లాకు చెందిన ఎస్సీ విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కె. శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తి గల విద్యార్థులు నిర్ణీత నమూనాలో దరఖాస్తులను నింపి ఈ నెల 14వ తేదీ నుంచి 29వ తేదీ లోపు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. అందిన దరఖాస్తులను పరిశీలించిన అనంతరం ఎంపిక ప్రక్రియ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం రూ.1.50 లక్షల లోపు ఉండాలని, పట్టణ ప్రాంతాలకు చెందిన అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం రూ.2 లక్షల లోపు ఉండాలని పేర్కొన్నారు. విద్యార్థుల జనన తేదీ 01-06-2019 నుంచి 31-05-2020 మధ్య ఉండాల్సి ఉంటుందని తెలిపారు. దరఖాస్తుతో పాటు తహసీల్దార్ లేదా మున్సిపల్ కమిషనర్ జారీ చేసిన జనన ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, నివాస ధ్రువీకరణ పత్రం, తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు సమర్పించాలని సూచించారు. ఎంపికైన విద్యార్థులకు పాఠశాలలో హాస్టల్ వసతి కల్పించబడదని స్పష్టం చేశారు. దరఖాస్తు ఫారాలు మహబూబాబాద్ జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయంలో పని వేళల్లో లభ్యమవుతాయని తెలిపారు.




## ప్రేమ పేరుతో నయవంచన

- యువతిపై పలుమార్లు లైంగిక దాడి
- బాధితురాలి ఫిర్యాదుతో నిందితుడి అరెస్టు

**ప్రభాత గమనం, వరంగల్ క్రైమ్ బ్యూరో:**

ప్రేమ పేరుతో యువతిని మోసం చేసి లైంగిక దాడికి పాల్పడిన నిందితుడిని అరెస్టు చేసినట్లు గీసుకొండ సీఐ విశ్వేశ్వర్ తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు వెల్లడించిన వివరాల ప్రకారం.. గీసుకొండ మండలం మనుగొండ గ్రామానికి చెందిన ఉదయ్ శంకర్‌కు బాధిత యువతితో పదో తరగతి నుంచే పరిచయం ఏర్పడింది. ఆ పరిచయాన్ని ప్రేమగా మార్చుకున్న నిందితుడు తాను ప్రేమిస్తున్నానని, వివాహం చేసుకుంటానని నమ్మబలికాడు. అనంతరం పెళ్లి చేసుకుంటానని చెప్పి పలుమార్లు బెదిరింపులకు గురి చేస్తూ బలవంతంగా శారీరకంగా కలిసినట్లు బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. తర్వాత వివాహం గురించి ప్రశ్నించగా ఫొటోలు సోషల్ మీడియాలో పెడతానని, కుటుంబ సభ్యులను చంపేస్తానని బెదిరించినట్లు తెలిపింది. ఈ నెల 24వ తేదీ రాత్రి సమయంలో నిందితుడు యువతి ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించగా స్థానికులు పట్టుకుని ప్రశ్నించినట్లు సమాచారం. అప్పుడు తాను ఆమెను ప్రేమిస్తున్నానని, వివాహం చేసుకుంటానని నిందితుడు చెప్పినట్లు తెలిసింది. అనంతరం ఈ నెల 25న బాధితురాలి కుటుంబ సభ్యులు గ్రామ పెద్దలతో కలిసి నిందితుడి ఇంటికి వెళ్లి వివాహం విషయమై మాట్లాడగా, నిందితుడు ఉదయ్ శంకర్‌తో పాటు అతని తండ్రి సమ్మయ్య, అక్క అన్నపూర్ణ కలిసి బాధిత కుటుంబ సభ్యులను దూషించి బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితురాలి ఫిర్యాదు ఆధారంగా గీసుకొండ పోలీస్‌స్టేషన్‌లో సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సీఐ తెలిపారు. పరారీలో ఉన్న నిందితుడు ఉదయ్ శంకర్‌ను ఊకల్ క్రాస్ వద్ద అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు.

## అర్ధరాత్రి ఎస్పీ తనిఖీలు

- కురవి చెక్ పోస్ట్ ను అర్ధరాత్రి తనిఖీ చేసిన ఎస్పీ శబరీష్
- అక్రమ పశువుల రవాణాపై ప్రత్యేక నిఘా
- ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశం
- 24 గంటలు అప్రమత్తంగా విధులు నిర్వహించాలి
- అనుమానాస్పద వాహనాల సమాచారాన్ని అందించాలని సూచన

**ప్రభాత గమనం, వరంగల్ క్రైమ్ బ్యూరో:**



బక్రీద్ పండుగ నేపథ్యంలో జిల్లాలో ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్‌పోస్టుల పనితీరును జిల్లా ఎస్పీ డా. శబరీష్ అర్ధరాత్రి ఆకస్మికంగా పరిశీలించారు. ఇందులో భాగంగా కురవి పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్‌ను సందర్శించి అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. అక్రమ పశువుల రవాణాను ఎట్టి పరిస్థితుల్లోనూ అరికట్టాలని, చెక్‌పోస్ట్ ద్వారా వెళ్లే ప్రతి వాహనాన్ని పూర్తిస్థాయిలో తనిఖీ చేయాలని ఎస్పీ ఆదేశించారు. పశువులను తరలిస్తున్న వాహనాలకు సంబంధించిన అవసరమైన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. అనుమానాస్పద వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, విధుల్లో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. షిఫ్ట్ విధానంలో సమన్వయంతో విధులు నిర్వహించాలని ఆదేశించారు. తనిఖీల సమయంలో అనుమానాస్పదంగా ప్రవర్తించే వ్యక్తులు లేదా పారిపోయే వాహనాల సమాచారాన్ని వెంటనే ఉన్నతాధికారులకు చేరవేయాలని సూచించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని ఎస్పీ పేర్కొన్నారు.

# రాష్ట్రంలో శాంతిభద్రతలకు
# విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

- బక్రీద్ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అప్రమత్తమైన పోలీస్ యంత్రాంగం
- అక్రమంగా పశువులను రవాణా చేస్తే కఠిన చర్యలు
- చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే క్రిమినల్ కేసులు తప్పవు
- రాష్ట్రవ్యాప్తంగా 203 చెక్ పోస్టులతో ముమ్మర తనిఖీలు
- సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులపై ప్రత్యేక నిఘా
- రెండు వర్గాల మధ్య ఘర్షణలు తలెత్తకుండా అప్రమత్తం
- పోలీస్, రెవెన్యూ, పశుసంవర్ధక శాఖల సమన్వయంతో చర్యలు
- వివిధ శాఖల అధికారులతో డీజీపీ సీవీ ఆనంద్ వీడియో కాన్ఫరెన్స్

**ప్రభాత గమనం, వరంగల్ క్రైమ్ బ్యూరో:**

బక్రీద్ పండుగ సందర్భంగా రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపడుతోందని రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. బుధవారం వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీస్ కమిషనర్లు, జిల్లా ఎస్పీలతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.



### అక్రమ పశువుల రవాణాపై ప్రత్యేక నిఘా

సీఎం స్థాయిలో జరిగిన చర్చలు, అనంతరం ఉప ముఖ్యమంత్రి నిర్వహించిన సమీక్షా సమావేశ నిర్ణయాల మేరకు ఈ నెల 27న జరిగే బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టాలని డీజీపీ అధికారులను ఆదేశించారు. బక్రీద్ పండుగ అత్యంత సున్నితమైనదని, రెండు వర్గాల మధ్య ఎలాంటి ఘర్షణలు తలెత్తకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. పశువుల రవాణా విషయంలో కౌ స్లాటర్ యాక్ట్–1977, ట్రాన్స్‌పోర్ట్ యాక్ట్–1978, ప్రివెన్షన్ ఆఫ్ క్రూరెల్టీ టు యానిమల్స్ యాక్ట్–1960 చట్టాలను కచ్చితంగా అమలు చేయాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### రాష్ట్రవ్యాప్తంగా 203 చెక్‌పోస్టులు

పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లో 52 అంతరాష్ట్ర చెక్‌పోస్టులతో పాటు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 203 చెక్‌పోస్టులను ఏర్పాటు చేసినట్లు డీజీపీ వెల్లడించారు. అనుమానాస్పద ప్రాంతాల్లో తనిఖీలు ముమ్మరం చేయాలని అధికారులకు సూచించారు.

### చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే చర్యలు

పశువుల రవాణాపై అనుమానం ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలే తప్ప, రోడ్లపైకి వచ్చి ఘర్షణ వాతావరణం సృష్టించకూడదని ఖురేషీలు, గోరక్షక బృందాలకు సూచించారు. నిబంధనలు అతిక్రమించి రాద్ధాంతం చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు సస్పెక్ట్ షీట్లు కూడా ఓపెన్ చేస్తామని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో గందరగోళం సృష్టించే పోస్టులు చేసే వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని, అవసరమైతే వారిని పోలీస్ స్టేషన్లకు పిలిపించి హెచ్చరించాలని డీజీపీ అధికారులకు ఆదేశించారు.

### శాఖల సమన్వయంతో చర్యలు

పోలీస్, మున్సిపల్, పశుసంవర్ధక, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పని చేయాలని, ఇందుకోసం ప్రత్యేక వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేసి సమాచారాన్ని పంచుకోవాలని సూచించారు. సీజ్ చేసిన పశువుల సంరక్షణ కోసం క్యాటిల్ పాండ్లు ఏర్పాటు చేసి సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎంఏయూడీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, పశుసంవర్ధక శాఖ కార్యదర్శి కె. ఇలంబర్తి, డైరెక్టర్ గోపి, శాంతిభద్రతల డీజీపీ మహేష్ ఎం. భగవత్, ఐజీపీలు చంద్రశేఖర్ రెడ్డి, షానవాజ్ ఖాసిం, కార్తికేయ, ఇంటెలిజెన్స్ డీఐజీ భాస్కరన్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by PANDULA RAVICHANDER at .H NO 1-67/16/B/R NTR NAGAR COLONY KESAMUDRAM VILLEGE, MAHABUBABD, TELANGANA, 506101, Editor. P. Ravichander. email:www.prabhatagamanam.com * RNI NO.TELTEL/2022/83842* CELL : 7780470374